

బాలికల వసతి గృహంలో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి



70వ వార్డులో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ ఉరుకూటి చందు తదితరులు



కణితి కూడలిలో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, వేణుబాబు



69వ వార్డు నాతయ్యపాలెంలో కేక్ కట్ చేస్తున్న వార్డు అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు

క్లుప్తంగా

క్రికెట్ ట్రోఫీ ఆవిష్కరణ

అగనంపూడి: సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని 87వ వార్డు యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీని శనివారం నిర్వాహకులు ఆవిష్కరించారు. వడ్లపూడిలోని ఎస్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్, వార్డు ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. నిర్వాహకులు కాండ్రేగుల ధనుష్, శిరపసొట్టి కేశవ మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు వచ్చేనెల 4వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు.

శ్రీవారి అన్నదాన మూల నిధికి విరాళాలు



విరాళం అందజేస్తున్న యార్లగడ్డ ఎల్లమనీయుడు, రాణి దంపతులు

అక్కిరెడ్డిపాలెం: షీలానగర్ ఎస్బీబీఎల్‌లోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో శ్రీవారి అన్నదాన మూల నిధికి దాతలు విరాళాలు అందజేస్తున్నారు. శనివారం కాకానినగర్‌కు చెందిన యార్లగడ్డ ఎల్లమనీయుడు, రాణి దంపతులు రూ.1,00,116 చెక్కును దివ్యక్షేత్రం ట్రస్ట్ ప్రతినిధులకు అందజేశారు. కాకినాడకు చెందిన చేకూరి నాగేశ్వరరావు, రమాదేవి దంపతులు రూ.10,116లు,అలాగే గాజువాక సెలెక్ట్ అపార్ట్‌మెంట్‌కు చెందిన వెంకన్న బాబు, వరలక్ష్మి దంపతులు శ్రీవారి అన్నదాన మూల నిధికి రూ.5 వేలు అందజేశారు.

150 మందికి నేత్ర వైద్య పరీక్షలు

పెదగంట్యాడ: అదానీ గంగవరం పోర్టు సీఎస్సార్ విభాగం ఆధ్వర్యంలో జీవీఎంసీ 75వ వార్డు నెల్లిముక్కులోని జీవీఎంసీ కల్యాణ మండపంలో శనివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. శిబిరాన్ని వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, న్యూపోర్టు పోలీస్ స్టేషన్ సీఐ తోటాడ కామేశ్వరరావు ప్రారంభించారు. మొత్తం 150 మంది రోగులను వైద్యులు పరీక్షించారు. ఉచితంగా మందులు అందజేశారు.

దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

ఉక్కునగరం: విధి నిర్వహణలో ఉన్న కోర్టు సిబ్బందిపై దురుసుగా వ్యవహరించిన వ్యక్తిపై స్టీల్‌ప్లాంట్ పోలీసులు కేసు నమోదు చేశారు. గాజువాక కోర్టు అసిస్టెంట్ ప్రభాకరరావు సహోద్యోగి టి. రవికుమార్‌తో కలిసి గత నెల 30న స్టీల్‌ప్లాంట్‌లోని ట్రాఫిక్ విభాగానికి సమన్లు అందజేయడానికి వెళ్లారు. అక్కడకు వచ్చిన బాపనయ్య కాగితాలు లాక్కుని వెళ్లిపోయారు. కోర్టు సిబ్బంది వాటిని ఇవ్వాలని కోరినా అతను నిరాకరించారు. దాంతో వారు తిరిగి కోర్టుకు వెళ్లి పోయారు. సాయంత్రం బాపనయ్య కుమారుడు కోర్టుకు వచ్చి ఆ కాగితాలు ఇచ్చాడు. విధుల్లో ఉన్న తమను ఇబ్బంది పెట్టాడని ప్రభాకరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్టీల్‌ప్లాంట్ సీఐ కేశవరావు శనివారం బాపనయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు సాయి



వెంకటసాయి

అగనంపూడి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) రాష్ట్రస్థాయి క్రికెట్ (అండర్-19) పోటీలకు 85వ వార్డు అగనంపూడి సమీపంలోని ఏబీఎస్ పాఠశాలకు చెందిన ఎం.వెంకటసాయి ఎంపికయ్యాడు. ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు కృష్ణాజిల్లా మచిలీపట్నంలో నిర్వహించనున్న పోటీల్లో వెంకటసాయి పాల్గొనున్నారని ప్రిన్సిపాల్ పద్మజా తెలిపారు. శనివారం పాఠశాలలో వెంకటసాయిని పాఠశాల వ్యవస్థాపకులు పీఎం కొండయ్య, డైరెక్టర్ దీపక్ అభినందించారు.



87వ వార్డులో మొక్కలు నాటుతున్న వార్డు ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు



నమ్మిదొడ్డి పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న బట్టు పైడిరెడ్డి, మద్ది శ్రీను

సంక్షేమ ప్రదాత వైఎస్ జగన్

మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, తిప్పల గురుమూర్తిరెడ్డి

ఘనంగా వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు

సేవా కార్యక్రమాలు నిర్వహించిన వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పేదలకు చీరల పంపిణీ, రోగులు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. భారీగా కేక్‌లు కట్ చేసి ప్రజానేతపై అభిమానాన్ని చాటుకున్నారు. సంక్షేమ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన గొప్పనాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని నాయకులు కొనియాడారు.



వడ్లపూడిలో ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

పెదగంట్యాడ: సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకుని వారి గుండెల్లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, తిప్పల గురుమూర్తిరెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పెదగంట్యాడ జంక్షన్‌లో శనివారం అట్టహాసంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేద ప్రజల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంతో ఆయన పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖంగా జీవించేవారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పరిపాలన చేసిన ఏకైక నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి అని కొనియాడారు.పెదగంట్యాడ కూడలిలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గాజువాక పరిశీలకుడుతిప్పల దేవన్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడిపరదేశి, నాయకలు పల్లా చినతల్లి, గొందేశి శ్రీనివాస్‌రెడ్డి, కొయ్య భారతి, గొందేశి మహేశ్వరరెడ్డి, మంత్రి శంకరనారాయణ, గంట్యాడ గురుమూర్తి, రోజారాణి, నక్క వెంకటరమణ, వెంకటేష్, అప్పారావు, పిట్టా రెడ్డి, సంపంగి ఈశ్వరరావు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 77వ వార్డు నమ్మిదొడ్డిలోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు బట్టు పైడిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు మద్ది శ్రీను, ఎంపీరెడ్డి, బి అప్పలరెడ్డి, కర్రి అప్పారావు, డి తాతారావు, వి వెంకటరెడ్డి,మద్ది అప్పారావు పాల్గొన్నారు.

తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో..

- వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను జీవీఎంసీ 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో ఎస్వై నాయుడు, దుర్గారెడ్డి, తిరుపతి, ఎం .నాగేశ్వరరావు, ధనంజయ, శ్రీను, జగన్నాథ రావు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదినోత్సవం

గాజువాక : స్థానిక దారుల్ ఉలూమ్ ఇషాకియా నూరియా ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్‌లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు బొల్లవరపు జాన్ వెస్లీ బర్త్‌డే కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు రహమతుల్లా బేగ్, ఉపాధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్ సాహెబ్, జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ షరీఫ్, ప్రిన్సిపాల్ మహ్మద్ జాఫర్ అలీ పాల్గొన్నారు.

- 66వ వార్డు పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు పెదిరెడ్ల ఈశ్వరరావు, కరణం వేణుగోపాలరావు, పేరం రామకృష్ణారెడ్డి, షఫీ, కర్రి జగన్ మోహన్, కుప్పిలి సత్యనారాయణ, ఖాజా, ఉమాదేవి, ఫాతిమా పాల్గొన్నారు.
- 67వ వార్డులో డీసీఎంఎస్ మాజీ చైర్ పర్సన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు అచ్చయ్యనాయుడు, పల్లా పెంటారావు, అదపాక సూర్య, ఈశ్వరరావు, జగన్‌నాయుడు, తాతాజీ, అన్నపూర్ణ, లక్ష్మి పాల్గొన్నారు.
- 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో నాయకులు పాలఘాట్ కృష్ణ, నీలాతి అచ్చిబాబు, ఆచారి, నీలకంఠం, రంగాల పైడి రాజు, ఐఎస్ఎన్ రాజు, బాబులునాయుడు, సత్యం, రాములమ్మ, రాజ్యలక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు.
- 72వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జగన్ మోహన్‌రెడ్డి పేరిట త్రిశక్తి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకలు మధుసూదన్‌రెడ్డి, షణ్ముఖ్ మధు, జానకి, మురళి, గోవింద్, సంతోష్, హంసవేణి, గౌరీ శంకర్, చందు, కుమార్‌సాయి, డేవిడ్, కార్తీక్, గోవింద్ పాల్గొన్నారు.

విస్తృతంగా సేవా కార్యక్రమాలు

అగనంపూడి: వడ్లపూడిలో మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం ఆస్పత్రిలో రోగులు, వృద్ధులు, దివ్యాంగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. గాజువాక మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు వాడపల్లి రామచంద్రరాజు, బొడ్డ సన్యాసిరావు, పిన్నింటి సంతోష్, దుగ్గపు వాసు, ఎల్ఐసీ నాయుడు, చిత్రాడ రాజు,రవి, దుగ్గపు నరసింహమూర్తి, గెద్దాడ నాగరాజు పాల్గొన్నారు.

- కణితి కాళింగ వీధి గాంధీ బొమ్మ కూడలిలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య కేక్ కట్ చేశారు. తర్వాత పేదలకు చీరలు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో నాయకులు గుడివాడ లతీష్, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బొండా గోవిందరాజులు, ప్రగడ శంకరరావు, గొనప సన్యాసి నాయుడు, బుల్లెట్ రమణ, మార్పు గోవింద్, దాకా సత్తిబాబు, కర్రి వెంకటేష్ పాల్గొన్నారు.
- 87వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి అనంతరం శివాజీనగర్ పార్క్ ఆవరణలో మొక్కలు నాటారు. వార్డు పార్టీ ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు నేతృత్వంలో చేపట్టిన కార్యక్రమంలో నాయకులు కాండ్రేగుల రమణ, బొడ్డ సూరిబాబు, వడ్లపూడి ఈశ్వరరావు, ప్రగడ గోవిందరాజులు, కోమటి రమాదేవి, జెర్రిపోతుల ఈశ్వరరావు, కాండ్రేగుల అప్పలనాయుడు, కొప్పుల రమేష్, తోట గోవిందరావు, జొన్నకూటి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.
- 88వ వార్డు వెదుళ్లనరవలో వార్డు అధ్యక్షుడు దాడి నూకరాజు ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ చేపట్టారు. నాయకులు ఆళ్ల పైడిరాజు, శేఖరమంత్రి శ్రీనివాసరావు, దివ్వెల శ్రీధర్, వంగలపూడి గణేష్, శరగడం సతీష్, మళ్ల చిన్న, సత్యారావు, రాంబాబు, జగదీష్ పాల్గొన్నారు.

68, 69 వార్డుల్లో..

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డు మింది గుడివాడ అప్పన్న కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, వైఎస్సార్ రాష్ట్ర సీపీ సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సండ్రాన నూకరాజు, ఈటి సరేష్, నేలపాటి సత్యవతి, రొక్కం వెంకట్రావు, గుర్రం త్రినాథ్, రాజు, గొంతిన శ్రీనివాసరావు, రాజు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 69వ వార్డులో వార్డు అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కాకి అప్పలరెడ్డి, అంగ బాబూరావు, విరోతి రాము, కమరున్నీసా బేగం , సాలాపు వెంకట్రావు, కృష్ణంరాజుపాల్గొన్నారు.

ఉక్కునగరం: స్టీల్ వైఎస్సార్‌టీయూసీ ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్ సెంట్రల్ స్టోర్స్ కూడలి వద్ద యూనియన్ ప్రధానకార్యదర్శి డి.వి. రమణారెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కర్రి దాలి నాయుడు, పుల్లారావు, గళ్లా శంకర్, ఎన్నేటి రమణ, పేర్ల నూకాజు, మహేశ్వరరెడ్డి, బ్రహ్మం, జనార్థన్, శశిభూషణరావు, పోలారెడ్డి, నందిబాబు, సాగర్, దూడ త్రినాథరెడ్డి, గుర్నాథరెడ్డి పాల్గొన్నారు.

- 78వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు సెక్టార్-11 కాంప్లెక్స్ వద్ద కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. సాపే బ్రహ్మయ్య, రావాడ శివ, మాటూరి శ్రీనివాసరావు, ఎన్. రమేష్‌కుమార్, రేజేటి అప్పారావు, కె. అమ్మాజీ, వర్మ, బాషా తదితరులు పాల్గొన్నారు.



స్టీల్‌ప్లాంట్‌లో వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకల్లో వైఎస్సార్‌టీయూసీ నాయకులు



68వ వార్డు మిందిలో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ గుడివాడ అనూష, లతీష్‌లు



దారుల్ ఉలూమ్ ఇషాకియా నూరియా విద్యాసంస్థలో కేక్ కట్ చేస్తున్న జాన్‌వెస్లీ



వెదుళ్లనరవలో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న వార్డు అధ్యక్షుడు దాడి నూకరాజు



స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



67వ వార్డులో చీరలు పంపిణీ చేస్తున్న డీసీఎంఎస్ మాజీ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి



66వ వార్డులో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ ఇమ్రాన్ తదితరులు



72వ వార్డులో చీరలు పంపిణీ చేస్తున్న వాసు

ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి



శ్రీనివాస రామానుజన్ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న చందు, అధ్యాపకులు

గాజువాక: ప్రఖ్యాత గణిత శాస్త్ర కోవిదుడు సర్ శ్రీనివాస రామానుజన్ జయంతిని స్థానిక ఎంవీఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు, విశ్రాంత ఉపాధ్యాయుడు సింహాద్రి రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వి.రామరావు, ప్రిన్సిపాల్ ఎ.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నకు పుష్పాభిషేకం

అక్కిరెడ్డిపాలెం: ధనుర్మాసం సందర్భంగా పలు ఆలయాల్లో శనివారం లక్ష పుష్పార్చన, లక్ష తులసి అర్చన నిర్వహించారు. షీలానగర్‌లోని స్వామి అయ్యప్ప దేవాలయంలో అయ్యప్పకు సామూహిక లక్షపుష్పార్చన పూజలు చేశారు. స్వామి అయ్యప్ప దేవాలయ సమితి అధ్యక్షుడు ఎస్.ఎ.నాయుడు, కార్యదర్శి శేషగిరిరావు ఆధ్వర్యంలో జరిగిన పుష్పార్చనలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

- భెల్ సిగ్నల్ పాయింట్ వద్ద గల ప్రసన్న వేంకటేశ్వరాలయంలో ప్రసన్న వేంకటేశ్వరునికి సామూహిక లక్ష తులసి అర్చన పూజలు ఘనంగా నిర్వహించారు.

దయాల్‌నగర్‌లో కూలిన రేకుల షెడ్డు



కూలిన రేకుల షెడ్డు వెనుక గదిని పరిశీలిస్తున్న డీటీ విజయ్‌భాస్కర్

పెదగంట్యాడ: జీవీఎంసీ 74వ వార్డు పరిధి దయాల్‌నగర్ లోవలో ఓ రేకులషెడ్ శుక్రవారం రాత్రి కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఉన్న ఎన్. లక్ష్మి అనే మహిళకు గాయాలయ్యాయి. వివరాలు.. నిర్జోగి సూర్యనారాయణ అనే వ్యక్తి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులతో కలసి దయాల్‌నగర్ లోవలో నివాసం ఉంటున్నాడు. కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆ ఇల్లు నానిపోయింది. శుక్రవారం రాత్రి ఒక్కసారిగా కుప్ప కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో వెనుక గదిలో ఉన్న నిర్జోగి లక్ష్మికి గాయాలయ్యాయి. సిమెంట్ ఇటుక కాలుపై పడి కాలు విరిగిపోయింది. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న డిప్యూటీ తహసీల్దార్ విజయ్ భాస్కర్, జోన్-6 ఏఎంవోహెచ్ డాక్టర్ కిరణకుమార్ ఆ ఇంటిని సందర్శించారు. బాధితులను పరామర్శించారు.ఉన్నతాధికారులకు పరిస్థితిని నివేదిస్తామన్నారు.

స్టీల్‌ప్లాంట్ సందర్శన



బ్లాస్ట్‌ఫర్నేస్ విభాగాన్ని సందర్శించిన జాతీయ సఫాయి కర్మచారి సభ్యులు వావా

ఉక్కునగరం: జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యుడు డాక్టర్ పి.పి. వావా శనివారం విశాఖ స్టీల్ ప్లాంట్ సందర్శించారు. ఆయనకు స్టీల్‌ప్లాంట్ ఇన్‌చార్జి సీఎండీ ఎ.కె. సక్సేనా, డైరెక్టర్లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన వారితో సమావేశమయ్యారు. సఫాయి కర్మచారుల సంక్షేమం కోసం స్టీల్‌ప్లాంట్ చేపట్టిన సౌకర్యాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన ఈడీ (వర్క్స్) బిల్డింగ్‌లోని మోడల్ రూమ్, అవార్డు గ్యాలరీలను సందర్శించారు. బ్లాస్ట్‌ఫర్నేస్-1, వైర్ రాడ్ మిల్ విభాగాల్లో ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్లు ఎ.కె. బాగ్చీ, డాక్టర్ ఎస్.సి. పాండే, గణేష్, జి.వి.ఎస్. ప్రసాద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

9న స్టీల్ క్లబ్ ఎన్నికలు

ఉక్కునగరం: ఉక్కు కనిష్ఠ అధికారుల మానసిక ఉల్లాస కేంద్రం (స్టీల్ క్లబ్) ఎన్నికలు జనవరి 9న నిర్వహించనున్నారు. ప్రస్తుత కార్యవర్గం కాలపరిమితి ముగియడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె. బాబూనాయక్ శనివారం నోటిఫికేషన్ జారీ చేశారు. ఈనెల 26న నామినేషన్ ఫారాలు అందజేయనున్నారు. జనవరి 2న వరకు నామినేషన్ల స్వీకరణ, 3న రాత్రి 8 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువుగా నిర్ణయించారు. 9న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3.30 వరకూ, మరలా సాయంత్రం 5.30 నుంచి 8 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అనంతరం ఎన్నికల ఫలితాలు వెల్లడించనున్నామని ఎన్నికల అధికారి తెలిపారు.

మానసిక ఒత్తిడి నివారణకు ధ్యానం దివ్య ఔషధం



అగనంపూడిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న బ్రహ్మకుమారీస్ జిల్లా

అగనంపూడి: ప్రతీ మనిషి దైనందిన జీవితంలో ధ్యానం భాగం కావాలని బ్రహ్మకుమారీస్ జిల్లా కోఆర్డినేటర్ రాజయోగి బీకే సోమేశ్వరి అక్కయ్య అన్నారు. అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా అగనంపూడిలోని దివ్యజ్యోతి భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మానసిక ఒత్తిళ్లు, బడలికల నుంచి ఉపశమనం పొందడానికి ధ్యానం ఒక దివ్య ఔషధంలా పని చేస్తుందని చెప్పారు. దీని వల్ల కలిగే అనుభూతి, ప్రతిఫలం ధ్యానులకు మాత్రమే తెలుస్తుందన్నారు. మానవాళి ప్రశాంత జీవనం గడపడమే సంస్థ లక్ష్యమన్నారు. అనంతరం 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమలో రాజయోగి బీకే శేఖర్ భాయీజీ, అగనంపూడి ఇన్‌చార్జి బీకే రామకోటి, సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు గుదే సుశీలా గజేంద్రరావు, బొండా ఈశ్వరరావు, బలిరెడ్డి సత్యనారాయణ, శ్రీనివాస్, బీకే రాము, బీకే రాజు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి షార్ట్ ఫిల్మ్ పోటీల్లో ప్రతిభ



షార్ట్ ఫిలిం పోటీల విజేతలైన విద్యార్థులు

పెదగంట్యాడ: ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి షార్ట్ ఫిల్మ్ పోటీల్లో నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కన్సొలేషన్ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం రాచకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ఇంధన శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు గానూ ఏటా షార్ట్ ఫిల్మ్ పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు ఇంధన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్, మేనేజింగ్ డైరెక్టర్ చక్రధర బాబు ప్రశంసా పత్రం అందజేశారని వివరించారు. నరసింహ మాస్టార్ ఆధ్వర్యంలో ప్రతి రోజూ విద్యుత్తు, ఇతర ఇంధన శక్తిని ఎలా పొదుపు చేయాలో వివరిస్తూ రెండు నిమిషాల వీడియోను 9వ తరగతి విద్యార్థులు సురేష్, తేజేశ్వరరావు, కార్తీక్ కుమార్, వంశీ, సాయి మౌనీష్ తయారు చేశారని తెలిపారు.

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం



బాధితులతో మాట్లాడుతున్న ఆర్ఐ రమ

పెదగంట్యాడ: జీవీఎంసీ 77వ వార్డు పిట్టవానిపాలెంలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమైంది. అగ్నిమాపక దళాధికారి గోపీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. కర్రి పైడితల్లి అనే వ్యక్తి భార్య పిల్లలతో కలసి పిట్టవానిపాలెంలో నివాసం ఉంటున్నారు.శనివారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులతో కలసి బయట ఉండగా ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఇంట్లోని సామగ్రి మొత్తం కాలిపోయాయి. అగ్నిమాపక దళ అధికారులు మంటలను అదుపు చేశారు. ఆర్ఐ రమ, వీఆర్వో రాజు సంఘటన స్థలానికి చేరుకున్నారు. సుమారు రూ.లక్ష ఆస్తి నష్టం సంభవించి ఉంటుందని అంచనా వేశారు.